


# గ్రేటర్ హైదరాబాద్



## ఘనంగా హనుమాన్ జయంతి

### పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య




**శంకర్ పల్లి, ఏప్రిల్ 02 (వుదయం):** శంకర్‌పల్లి మున్సిపాలిటీ కేంద్రంలోని ప్రముఖ శ్రీ హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్య అతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడుతూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, అభిషేకాలు, హోమాలు నిర్వహించగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. హనుమాన్ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి పట్టణంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనందంగా ఉందని భక్తులు తెలిపారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆలయంలో భక్తులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి హనుమంతుని ఆశీస్సులు పొందారు. స్వామివారి దర్శనం అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు ఎమ్మెల్యేకు తీర్థప్రసాదాలు అందజేశారు. హనుమంతుడు శక్తి, ధైర్యం, భక్తికి ప్రతీక అని పేర్కొన్న ఎమ్మెల్యే, ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సౌభాగ్యం కలగాలని ప్రార్థించారు. ప్రతి ఒక్కరూ హనుమంతుని ఆదర్శాలను జీవితంలో పాటిస్తూ మంచి మార్గంలో నడవాలని సూచించారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులతో ఎమ్మెల్యే మమేకమై ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే పాల్గొనడంతో కార్యక్రమానికి మరింత ప్రాధాన్యత పెరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ వేడుకలు భక్తుల మనసుల్లో భక్తి, ఉత్సాహాన్ని నింపుతూ శంకర్‌పల్లి ప్రాంతంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## పీర్జాదిగూడ బీజేపీలో ఏం జరుగుతుంది

### మూన్నాళ్ళ ముచ్చటగా మారిన బీసీ సామాజిక వర్గం అధ్యక్ష పదవి

- మళ్లీ తెరపైకి రెడ్డి సామాజిక వర్గం వైపే అధిష్టానం చూపు?
- మరోసారి బీసీ సామాజిక వర్గానికి మొండి చెయ్యేనా
- బహిరంగగానే పెదవి విరుచుతున్న భాజపా బీసీ కార్యకర్తలు నాయకులు



**మేడిపల్లి, వుదయం ప్రతినిధి ఏప్రిల్ 02 :** పీర్జాదిగూడ భారతీయ జనతా పార్టీలోని బీసీ కార్యకర్తలందరూ తమ బీసీలకు జరుగుతున్న అన్యాయం గురించి బాధపడుతూ.. అటు రాష్ట్ర నాయకులకు , ఇటు జిల్లా నాయకులకు చెప్పుకోలేక దిక్కుతోచని పరిస్థితిల్లో ఉన్నారు. పార్టీలో బీసీ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయం గురించి ప్రజలు కూడా విస్తు పోతున్నారు. భారతీయ జనతా పార్టీ ఉమ్మడి పిర్జాదిగూడ కార్పొరేషన్ లో గత 15 సంవత్సరాల నుండి ఒకే సామాజిక వర్గానికి పదవులు గాని, ఎటువంటి బాధ్యతలుగాని వారికే చెందుతున్నాయి. ఎంత కష్టపడ్డాగాని బిసి నాయకులకు కనీసం గుర్తింపు లేకుండా పోయిందని కార్యకర్తలు బహిరంగంగానే పెదవి విరుచుతున్నారు. ఈ మధ్యకాలంలో పార్టీ సంస్థాగతంగా పిర్జాదిగూడను రెండు భాగాలుగా చేసి ఈస్ట్ మరియు వెస్ట్ అంటూ విభజించారు. వెస్ట్ లో ఒక బీసీ నాయకుడిని గుడిలో మెల్ల అన్నట్టు నియమించారు, ఆ నియమించిన బిసి నాయకుడిని సంవత్సరం కాకముందుకే తొలగించారు. ఇప్పుడు డివిజన్ల వారీగా అంటూ ఆ బీసీ నాయకునికి అన్యాయం జరిగింది. అతని తొలగించి తిరిగి వేరే అధ్యక్షుడిని నియమించాలని పార్టీ నిర్ణయించింది . మరి ఇప్పుడైనా బీసీ వర్గానికి కేటాయిస్తారా లేదా మరి శర మామూలుగా ఇతర వర్గం వారికే నియమిస్తారా అంటూ పార్టీలోని కార్యకర్తలు మరియు భారతీయ జనతా పార్టీ స్థానిక సానుభూతిపరులు చర్చించుకుంటున్నారు.

## పథకాలు పకడ్బందీగా అమలు చేయాలి



**రంగారెడ్డి, ఏప్రిల్ 2 (వుదయం) :** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లాలోని మహేశ్వరం మండలంలోని తుమ్మలూరు గ్రామ పరిధిలో గల గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి తో కలిసి హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ కు విస్తరణ, విభిన్న ప్రతిభావంత ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోటారు వాహనాలు, పంటల వైవిధ్యం, సహజ సేంద్రీయ వ్యవసాయం పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వివిధ పథకాల లబ్ధిదారులు వారి అభిప్రాయాలను తెలియజేస్తూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మహిళా సాధికారత కొరకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, స్కూల్ యూనిఫాం కుట్టే పనులు, ఆర్టీసీ డ్రైవింగ్ శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈవో కృష్ణారెడ్డి, డిపిఓ సురేష్ మోహన్, జిల్లా అధికారులు శ్రీలత, సురేష్, వనజాత, శ్రీలక్ష్మి, లలితా దేవి, తాసిల్దార్, ఎంపీడీవో, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లైఓవర్ పనులలో వేగంపెంచాలి

### ఇంజనీరింగ్ అధికారులకు స్పెషల్ సిఎస్ ఆదేశం



**హైదరాబాద్, ఏప్రిల్ 02, 2026:** కేబీఆర్ పార్క్ ఫ్లైఓవర్ పనులను మరింత వేగిరం చేయాలనీ ఇంజనీరింగ్ అధికారులను రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ప్రత్యేక అధికారి జయేష్‌రంజన్ ఆదేశించారు. ఎల్ వి ప్రసాద్ ప్రసాద్ ఐ ఆసుపత్రి నుంచి జూబ్లీ హిల్స్ చెక్ పోస్ట్ ,రోడ్డు నెంబర్ 45 వరకు క్షేత్ర స్థాయిలో ఫ్లై ఓవర్ పనుల పురోగతిని జయేష్ రంజన్ కమిషనర్ ఆర్ వి కర్ణన్, చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో కలిసి గురువారం పరిశీలించారు. ట్రాఫిక్ ఇబ్బందులను శాశ్వతంగా దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ ఫ్లైఓవర్ పనులను చేపడుతుందన్నారు. పనులను వేగంగా పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి వారం పనుల పురోగతిని ఇంజనీరింగ్ అధికారులు సమీక్షించాలన్నారు. పనుల్లో మరింత వేగం పెంచేందుకు ఎంఈఐఎల్ (మెగా) సంస్థ అదనంగా మెషిన్ , మ్యాన్ పవర్ ను సమకూర్చుకోవాలని కమిషనర్ ఆదేశించారు.క్షేత్ర తనిఖీలో కమిషనర్ వెంట ఈఈ (ప్రాజెక్ట్స్), డీఈఈ, ఏఈఈ అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష



**శంకర్ పల్లి, ఏప్రిల్ 02 (వుదయం) :** శంకర్ పల్లి మండలం మోకిల గ్రామంలో గురువారం గ్రామ సర్పంచ్ చిట్టెంపల్లి శేఖర్ ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. మహిళా సంఘాల సభ్యులు (ఎస్‌హెచ్‌జీ), వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని గ్రామాభివృద్ధికి సంబంధించిన అంశాలపై విస్తృతంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామస్థాయిలో ఎలా అమలవుతున్నాయనే విషయంపై సమీక్ష జరిపారు. ప్రజలకు అందాల్సిన ప్రయోజనాలు అర్హులందరికీ అందేలా చూడాలని సర్పంచ్ శేఖర్ అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధి కోసం అవసరమైన ప్రాధాన్య పనులను గుర్తించి కార్యాచరణ రూపొందించారు. రైతు భరోసా పథకం అమలు, రైతులకు రావాల్సిన ఆర్థిక సహాయం, లబ్ధిదారుల జాబితాలో పేర్లు నమోదు వంటి అంశాలపై చర్చించారు. అలాగే సన్న రకం వరి బోనస్ పథకం ద్వారా రైతులకు ప్రోత్సాహకం అందించే విధానాన్ని వివరించారు. రైతులకు పంట పెట్టుబడికి సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకుల ద్వారా సహాయం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఇళ్ల మంజూరు, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని గ్రామసభలో స్పష్టంగా తీర్మానించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సురేష్‌బాబు, ఎంపీడీవో వి. వెంకయ్య, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, వ్యవసాయ అధికారి, అంగన్వాడీ టీచర్లు, ఏఈఓ, గ్రామ రెవెన్యూ అధికారి, లైన్ ఇన్స్పెక్టర్, కమ్యూనిటీ కోఆర్డినేటర్ (సీసీ), ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిర్ణయాలను త్వరలో అమలు చేస్తామని అధికారులు గ్రామసభలో హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆదేశం



**శంకర్ పల్లి, ఏప్రిల్ 02 (వుదయం) :** శంకర్‌పల్లి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో గురువారం రాష్ట్రప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వార్డు సభలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో ఒకేసారి వార్డు సభలు నిర్వహించడం ద్వారా ప్రజలకు ప్రభుత్వ పథకాలపై పూర్తి అవగాహన కల్పించడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగాలంటే ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారులకు తెలియజేసే వేదికగా ఈ వార్డు సభలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రజలతో ప్రభుత్వాన్ని మరింత దగ్గర చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలు, సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు నేరుగా తెలియజేయడానికి ఈ వార్డు సభలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆయా పథకాల కింద లబ్ధిదారుల వివరాలు, దరఖాస్తుల పరిశీలన, అర్హత ప్రమాణాలు వంటి అంశాలపై అధికారుల ద్వారా వివరణ ఇచ్చారని చెప్పారు. ఈ కార్యక్రమంలో శంకర్ పల్లి మున్సిపల్ చైర్పర్సన్ సాతా ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ జూలకంటి శ్వేతా పాండురంగారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ బి. పూర్ణిమ, మున్సిపల్ కమిషనర్ యోగేష్, మున్సిపల్ మేనేజర్ అంజన్ కుమార్‌తో పాటు ఆయా వార్డుల కౌన్సిలర్లు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి



**షాద్ నగర్, ఏప్రిల్ 02 (వుదయం) :** రాబోయే రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి పట్టణాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దబోతుందని, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ అన్నారు. 99 రోజుల ప్రభుత్వ ప్రణాళికలో భాగంగా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ 12, 13, 14 వార్డుల్లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డుల కౌన్సిలర్లు నాజియా బేగం, కళ్యాణ్ కార్ దిలీప్ తదితరుల వార్డులకు సంబంధించి గ్రామసభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్, కమిషనర్ సునీత రెడ్డి, ప్రత్యేక అధికారి ఏఈ రమేష్ లు హాజరైయ్యారు. వైస్ చైర్మన్ అందేమోహన్ మాట్లాడుతూ.. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డు, సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్లు వంటి వివిధ పథకాల లబ్ధిదారుల వారు పొందుతున్న లబ్ధి గురించి వివరించారు. జూన్ 2 నుంచి ప్రారంభించే ఇందిరమ్మ జీవిత బీమా పథకం, ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు అల్పాహార కార్యక్రమంతోపాటు పాలు లేదా రాగి జావా అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఎంతో గొప్పగా ఉండబోతున్నాయని రానున్న రోజులు బ్రహ్మాండంగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా ఈ సభలో ప్రజలు పింఛన్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వార్డు సభలకు హాజరైన మున్సిపల్ చైర్మన్



**షాద్ నగర్, ఏప్రిల్ 02 (వుదయం) :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికల 99 రోజుల ప్రణాళికలలో బాగంగా షాద్ నగర్ పట్టణం లో యోగ సెంటర్లో 23, 24, 25 వార్డు సభ కార్యక్రమానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, 24 వార్డు కౌన్సిలర్ అగ్గనూర్ విశాల,25 వవార్డు పెంటయ్య, మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి, షాద్నగర్ మున్సిపల్ ఇంచార్జ్ రమేష్ వార్డ్ ఇంచార్జ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు కృషి



**చేవెళ్ల, ఏప్రిల్ 2 (వుదయం) :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పిలుపునిచ్చారు.సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ 316వ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్లలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.నాయకులు ప్రకాష్ గౌడ్, రామస్వామి, శుభాన్ గౌడ్ లు ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బహుజన ఆత్మగౌరవానికి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచారని పేర్కొన్నారు.సమాజంలోని అన్ని వర్గాలకు రాజకీయ, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు.బహుజనులు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధ్యమని, పాపన్న గౌడ్ జీవితం నేటి తరం కోసం గొప్ప ఆదర్శమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో సుధాకర్ గౌడ్, కృష్ణ గౌడ్, గొల్లపల్లి సత్యం పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్నకు నివాళులు



**చేవెళ్ల, ఏప్రిల్ 2 (వుదయం)** బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ సేవలను చేవెళ్ల బీజేపీ నాయకులు ఘనంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఘనంగా వర్ధంతి నిర్వహణ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 316వ వర్ధంతి సందర్భంగా గురువారం చేవెళ్లలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి బీజెపి నాయకులు ఘనంగా నివాళులర్పించారు.భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అతెల్లి అనంత రెడ్డి మాట్లాడుతూ...సమాజంలోని వెనుకబడిన వర్గాల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం పాపన్న గౌడ్ చేసిన పోరాటం చిరస్మరణీయమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నేటితరం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. సమాజ న్యాయం, సమానత్వం కోసం పోరాడిన పాపన్న గౌడ్ ఆశయాలు నేటికీ ప్రాసంగికమేనని నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, శంకర్ గౌడ్ తో పాటు బీజేపీ నాయకులు చాకల శ్రీను, మధుకర్, గణేష్, అశోక్, జయసింహా, నాగరాజు, జంగయ్య పాల్గొని పాపన్న గౌడ్‌కు ఘన నివాళులు అర్పించారు.

## ఉద్రిక్తతల మధ్య కాటా శ్రీనివాస్ గౌడ్ హౌస్ అరెస్ట్

**రామచంద్రాపురం, ఏప్రిల్ 2 (వు దయం ) :** పటాన్‌చెరు నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. పటాన్చెరు కాంగ్రెస్ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్‌ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేయడంతో ఉద్రిక్తతలు తలెత్తాయి. ఏం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి తనపై చేసిన ఆరోపణలను గురువారం ఉదయం 11 గంటలకు బీరంగూడ శివాలయంలో నిరూపించాలని కాటా సవాల్ విసిరారు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణలు జరిగే అవకాశం ఉందని అంచనా వేసిన పోలీసులు ముందస్తు చర్యలకు దిగారు. కాటా నివాసం వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేసి, ఆయనను ఇంటి వద్దే నిర్బంధించారు. ఆయన కదలికలపై ఆంక్షలు విధిస్తూ పరిస్థితిని పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా, కాటా అనుచరులు పెద్ద సంఖ్యలో ఆయన ఇంటి వద్దకు చేరుకుని శివాలయానికి వెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని పోలీసులను కోరారు. అయితే అనుమతి నిరాకరించడంతో స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. తరువాత కాటా శ్రీనివాస్ గౌడ్ శివాలయానికి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు అడుగడుగునా అడ్డుకున్నారు. పోలీసులను తప్పించుకుని తన వాహనంలోకి ఎక్కేందుకు ప్రయత్నించిన ఆయనను పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా కాటాను నార్సింగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరోవైపు బీరంగూడ శివాలయం పరిసరాల్లోనూ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులో ఉన్నప్పటికీ, కాంగ్రెస్–బీఆర్ఎస్ నాయకుల మధ్య ఆరోపణలు, ప్రతిఆరోపణలు కొనసాగుతుండటంతో రాజకీయ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశముందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.




దక్షిణ మధ్య రైల్వే
Follow us on X @SCRailwayIndia
ద.మ. రైల్వేలోని టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in లో చూడవచ్చును

**ఇ-టెండరు కోరుతూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)** PUB/001

భారత రాష్ట్రపతి తరుపున డిప్యూటీ చీఫ్ సిగ్నల్ మరియు టెలికాం (నిర్మాణం), విజయవాడ వారు దిగువ పనుల కొరకు సింగిల్ ప్యాకెట్ టెండరింగ్ విధానంలో బహిరంగ టెండరు క్రింద ఇ-టెండరు కోరుతున్నారు.

క్ర.సం.:1, టెండరు ప్రకటన నం.: B-SG-CN-S AND T-BZA-2-2025-26, తేది:31. 03. 2026 పని పేరు: రాజమండ్రి రైల్వే స్టేషన్ల వద్ద పునః అభివృద్ధి కొరకు ఇంటిగ్రేటెడ్ ప్యాసింజర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌కు సంబంధించి టెలికాం పని. ప్రకటిత విలువ: రూ. 3,14,11,117. 38 పైసలు, పూర్తి చేయు కాలం: 06 నెలలు. ముగింపు తేది: 27.04. 2026న 15.00 గం.కు.

1. బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాలు కొరకు వెబ్‌సైట్ http://ireps.gov.in కు లాగిన్ కాగలరు.

2. టెండరుదారు టెండరు ముగింపు కాలం అయినట్టి సదరు పదిహేను రోజుల కాలం లోగా మాత్రమే టెండర్ దాఖలు/బిడ్డింగ్ ఆఫర్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేయవలెను.

3. టెండరుదారు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది) కొరకు టెండరు దాఖలు/బిడ్డింగ్ ప్రారంభ కాలం తేది వరకు గమనించగలరు.

డిప్యూటీ చీఫ్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్ (నిర్మాణం) విజయవాడ

**టెండరు నం: GTL-EM-85-2025-26 తేది: 31.03.2026** PUB/002

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/ నిర్వహణ/ గుంతకల్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం: GTL-EM-85-2025-26, పని పేరు: గుంతకల్ డివిజన్- 1. VPL, BLL, VP, HGI, BNL, KDT, NKDO & GPU స్టేషన్లలో ప్లాట్‌ఫామ్‌ల ఎత్తు పెంచుట మరియు కొత్త 3m (FOB) ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు, 2. IMAM, TIM, SNKG & TKBN స్టేషన్లలో ప్లాట్‌ఫామ్‌ల ఎత్తు పెంచుట- విద్యుత్ ఏర్పాట్లు, 3. హనుమాన్ సర్కిల్ స్టేషన్‌లో కొత్త 3m (FOB) ఏర్పాటు- విద్యుత్ ఏర్పాట్లు, సుమారు విలువ: రూ. 2,72,84,821.90/-

ముగింపు తేది మరియు సమయం: 22.04.2026న 15:00 గం.కు

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ కాగలరు. టెండరుకు ఏదైనా సవరణ ఉంటే, ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడుతుంది. టెండరుదారులు టెండరు డాక్యుమెంట్‌ను http://www.ireps.gov.in నుండి ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చును.

గమనిక: ఈ ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారు చెల్లుబాటులో గల DSC (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్, నిర్వహణ, గుంతకల్

**టెండరు ప్రకటన నం.38 to 40_DRM_W_HYB_26, తేది: 31.03.2026** PUB/003

భారత రాష్ట్రపతి తరపున డివిజనల్ రైల్వే మేనేజర్ / పనులు / హైదరాబాద్ డివిజన్ దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు 30.04. 2026న 15.00 గం.ల వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

టెండరు నం.38_DRM_W_HYB_26, పనిపేరు: ఎ. హైదరాబాద్ డివిజన్: అమృత్ భారత్ పథకంలో భాగంగా మేడ్చల్ వద్ద సబ్‌స్టేషన్ కోసం గది ఏర్పాటు, హెచ్‌టీ/ఎల్‌టీ బలోపేతం చేయుట. బి. AMQ లోని ప్రస్తుత స్టేషన్ భవనానికి మెరుగుదలలు మరియు AMQ & DYE లో టాయిలెట్ల ఏర్పాటు/మరమ్మతులు. (AMQ & DYE వద్ద పనులు చేపట్టాలి), సి. హైదరాబాద్ డివిజన్: LGDH వద్ద ఐలాండ్ ప్లాట్‌ఫామ్‌పై లిఫ్ట్ ఏర్పాటు. డి. HYB Div:- సఫిల్‌గూడ:- ప్లాట్‌ఫామ్ నం. 2/3 (ఐలాండ్ ప్లాట్‌ఫామ్)ను 75 మీటర్ల విస్తరణ. ఇ. HYB Div:- బొల్లారం పీఎఫ్ నం. 2/3 వద్ద ప్లాట్‌ఫామ్ 100 మీటర్ల విస్తరణ. సుమారు విలువ: రూ. 2,77,03,231.00, బయానా: రూ. 5,54,100.00.

టెండరు నం.39_DRM_W_HYB_26, పనిపేరు: ఎ. SSE/P.Way/UMRI & NZB పరిధిలోని ఆరు స్టేషన్లలో ఒక్కో యార్డ్ మెటీరియల్ స్టాకింగ్ రూమ్‌ల ఏర్పాటు. బి) హైదరాబాద్ డివిజన్- స్టేషన్ మరియు PWI కార్యాలయాల వద్ద స్లీపర్ మ్యాటింగ్. సి) హైదరాబాద్ డివిజన్- UMRI- MUE వివరన ప్రహరీ గోడ నిర్మాణం (500 మీటర్లు). డి) హైదరాబాద్ డివిజన్- KMC వద్ద డ్రెయిన్ పనులకు మరమ్మతులు (రెండు LH మరియు RH వైపు 800 మీటర్లు) మరియు స్టోన్ పిచింగ్. ఇ) హైదరాబాద్ డివిజన్- UPW- 300 మీటర్ల కొరకు సైడ్ డ్రెయిన్ ఎత్తు పెంచడం (రాతి కట్టడం). ఎఫ్) హైదరాబాద్ డివిజన్- UPW వద్ద పాయింట్ 13బి యొక్క LH మరియు RH ఇరువైపులా 800 మీటర్ల డ్రెయిన్ పనులకు మరమ్మతులు. జి) హైదరాబాద్ డివిజన్: కి.మీ. 482/600 -900 వద్ద LC సమీపంలో IDL వద్ద ప్రతిపాదిత డ్రెయిన్ నిర్మాణం. హెచ్) హైదరాబాద్ డివిజన్: గుడ్ లూప్ మరియు లూప్ లైన్-2 మధ్య నిలిచిపోయిన నీటి యొక్క గ్రేటింగ్ మరియు బెయిలింగ్ ఏర్పాటు. ఐ) హైదరాబాద్ డివిజన్: 300 మీటర్ల కోసం కి.మీ. 458/900-500 వరకు టో వాల్ ఏర్పాటు. జె) హైదరాబాద్ డివిజన్: BDHN మరియు ఇతర స్టేషన్లలో (నాన్-ట్రాక్ భాగం) కాంక్రీట్ స్లీపర్‌తో డెడ్ ఎండ్ పొడిగింపులో భాగంగా బఫర్ స్టాప్‌ల ఏర్పాటు. సుమారు విలువ: రూ. 8,80,66, 798.00, బయానా: రూ. 17,61,400.00.

టెండరు నం. 40_DRM_W_HYB_26, పనిపేరు: SSE /Works / KCG అధికార పరిధిలో KCG ట్రిప్ షెడ్ నిర్మాణం. సుమారు విలువ: రూ. 2,80,05,854.00, బయానా: రూ. 5,60,100.00.

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ : www.ireps.gov.in దర్శించగలరు.

డివిజనల్ రైల్వే మేనేజర్ / పనులు / హైదరాబాద్

**టెండరు ప్రకటన** PUB/004

భారత రాష్ట్రపతి తరపున సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజినీర్, సికింద్రాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ తెలిపిన పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా బహిరంగ టెండర్లు కోరుచున్నారు.

క్ర.సం: 1 టెండరు నం: C_SG_36_598, తేది:01.04.2026, ముగింపు తేది: 22.04.2026, పని పేరు: SC డివిజన్‌పై KZJ-SC-WD, VKB-PRLI, KHNP-KUKT, DKJ-MUGR, PSHP-BDCR, MTMI-SSLM సెక్షన్లు (B & D రూట్లు) లో ఫైర్ అస్పిరేషన్ సిస్టమ్ మరియు 30 సం.ల స్టేషన్లు / ప్రదేశాల వద్ద రిలే రూమ్, ఎక్విప్‌మెంట్ రూమ్ మరియు బ్యాటరీ రూమ్‌లలో RDSO రకంతో లోపభూయిష్టమైన / పాతబడిన నాన్ - RDSO ఫైర్ & స్మోక్ డిటెక్షన్ అలారం సిస్టం మార్పు చేయుట. సుమారు విలువ: రూ. 7,57,33,765.32, బిడ్ సెక్యూరిటీ/బయానా: రూ. 15,14,700.00/-

తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ : www.ireps.gov.in దర్శించగలరు. బిడ్ సెక్యూరిటీ / బయానా GCC 2022 ప్రకారంగా చెల్లించవలసి ఉంటుంది.

*IRSGCC-2022 ప్రకారం ఇ-టెండరు ఫారంలు టెండరుదారులందరికీ ఉచితంగా జారీ చేయబడుతుంది. (నిర్దేశం : IRGCC-2022 భాగం-1, క్లాజ్-3)

A001 సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, సికింద్రాబాద్

తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కొరకు మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కొరకు వెబ్‌సైట్ : https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in వద్ద దర్శించండి.

